## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

# State Legislature (రాష్ట్ర శాసన శాఖ)

- రాష్ట్ర శాసనశాఖ గూర్చి వివరించే నిబంధనలు - 168-212 (6వ భాగం) )
- 168వ నిబంధన ప్రకారం రాష్ట్రంలో రాష్ట్ర శాసనశాఖ ఉంటుంది.
- రాష్ట్ర శాసనశాఖ అనగా విధాన పరిషత్, విధాన సభ మరియు గవర్నర్.
- రాష్ట్ర శాసనశాఖలో మూడవ సభ - గవర్నర్
- రాష్ట్ర శాసనశాఖలో అంతర భాగము - గవర్నర్
- ఎగువ సభ - విధాన పరిషత్
- దిగువ సభ - విధాన సభగా పిలుస్తారు.
- రాజ్యాంగం ప్రకారం శాసనశాఖలో సభ్యత్వం లేకుండా సమావేశాలకు హాజరయ్యే ఏకైక వ్యక్తి - అడ్వకేట్ జనరల్
- అడ్వకేట్ జనరల్ శాసనశాఖలో బిల్లుపై జరిగే ఓటింగ్ లో పాల్గొనకూడదు.
- సభలో జరిగే చర్చలో పాల్గొని ప్రసంగిస్తారు.
- ఆర్థిక విషయాల్లో విధానసభకు ఎక్కువ అధికారాలు, విధాన పరిషత్ కు తక్కువ అధికారాలు ఉంటాయి.
- విధాన పరిషత్ ను విధాన మండలిగా, విధాన సభను శాసన సభగా పిలుస్తారు.
- ప్రతిపక్ష నాయకులకు రాష్ట్ర కేబినెట్ మంత్రితో సమానమైన హోదా, గౌరవం ఉంటుంది.
- ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు పొందడానికి కనీసం 1/10వ వంతు సభ్యుల మద్దతు ఉండాలి.
- శాసనసభ సమావేశం జరగడానికి కనీసం 1/10వ వంతు సభ్యులు హాజరుకావాలి.
- రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర శాసనశాఖ సంవత్సరానికి 2 సార్లు సమావేశం కావాలి.
- 2 సమావేశాల మధ్య కాలవ్యవధి - 6 నెలలు ఉండాలి.
- సాధారణంగా రాష్ట్ర శాసనశాఖ సంవత్సరానికి 3 సార్లు సమావేశమవుతుంది.

అవి:

1) బడ్జెట్ సమావేశాలు (Budget Session)

2) వర్షాకాల సమావేశాలు (Monsoon Session)

(3) శీతాకాల సమావేశాలు (Winter Session)

- రాజ్యాంగం ప్రకారం శాసనసభా సమావేశాలకు గరిష్ట సంఖ్య లేదు.
- సంవత్సరానికి ఎన్నిసార్లు అయినా శాసనసభా సమావేశాలు జరగవచ్చును.
- ఎక్కువ రోజులు శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి.

- తక్కువ రోజులు వర్షాకాలం సమావేశాలు జరుగుతాయి.

## State Legislative Council (విధాన పరిషత్)

- విధాన పరిషత్ గూర్చి వివరించే నిబంధన - 171
- 169వ నిబంధన ప్రకారం పార్లమెంట్ సాధారణ మెజార్టీతో విధాన పరిషత్ ను ఏర్పాటు లేదా రద్దు చేస్తుంది.
- రాష్ట్ర శాసనసభ 2/3వ వంతు మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదించి సిఫారసు చేసినట్లయితే పార్లమెంట్ సాధారణ మెజార్టీతో
- ప్రస్తుతం 7 రాష్ట్రాల్లో ద్విసభా విధానము అమలులో ఉంది.
- 1. ఉత్తరప్రదేశ్ - 100 2. మహారాష్ట్ర - 78 3. బీహార్ - 76 4. కర్ణాటక - 76 5. ఆంధ్రప్రదేశ్ - 58 - 6. తెలంగాణ - 43 7. జమ్మూకాశ్మీర్- 36 - -
- అతి త్వరలో విధాన పరిషత్ రాజస్థాన్, ఒడిషా రాష్ట్రాల్లో ఏర్పాటు అవుతాయి
- AP విధానపరిషత్ తొలిసారిగా ఏర్పడిన సం. 1958.
- AP విధాన పరిషత్ రద్దు అయిన సం.1985
- రాజ్యాంగ ప్రకారం విధాన పరిషత్ కనీస సభ్యుల సంఖ్య - 40 మంది
- రాజ్యాంగ ప్రకారం విధాన పరిషత్ గరిష్ఠ సభ్యుల సంఖ్య శాసనసభా సభ్యుల మొత్తంలో 1/3వ వంతుకు మించి వుండకూడదు.
- 171వ నిబంధన ప్రకారం ముఖ్యమంత్రి సూచన మేరకు గవర్నర్ 1/6 వ వంతు సభ్యులను విధానపరిషత్ కు నియమిస్తారు.(కలలు, సాహిత్యం , సమాజ సేవ, శాస్త్ర సాంకేతిక మరియు ఇతర రంగాల్లో అనుభవం గలవారు)

## (Qualifications) అర్హతలు

- భారతీయ పౌరుడైవుండాలి.
- కనీస వయస్సు 30 సంవత్సరాలు నిండివుండాలి.
- లాభాదాయకమైన పదవి ఉండరాదు.
- ఎస్సీ, ఎస్టీలు 5,000: ఇతరులు 10,000 రూ.లను డిపాజిట్ చేయాలి.

## (Election - Tenure) ఎన్నిక విధానము- పదవీ కాలం

- విధాన పరిషత్ ఎన్నికలను నిర్వహించేది - భారత ఎన్నికల సంఘం.
- విధాన పరిషత్ సభ్యులను ఈ క్రింది వారు ఎన్నుకుంటారు. --

# రాష్ట్ర శాసన శాఖ

## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

1. శాసనసభ సభ్యులు 1/3వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు.
2. స్థానిక సంస్థలు 1/3వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు.
3. ఉపాధ్యాయులు 1/12వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు.
4. పట్టభద్రులు 1/12వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు.
5. ముఖ్యమంత్రి సూచన మేరకు గవర్నర్ 1/6వ వంతు సభ్యులను నియమిస్తారు. (కళలు, సాహిత్యం , సామాజిక సేవ, శాస్త్రసాంకేతిక మరియు ఇతర రంగాల్లో అనుభవం గలవారు)
6. విధాన పరిషత్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించేది - చైర్మన్.

- విధాన పరిషత్ శాశ్వతమైనది కాదు.
- పార్లమెంట్ సాధారణ మెజార్టీతో విధాన పరిషత్ ను రద్దు చేస్తుంది.
- విధాన పరిషత్ సభ్యుల పదవీ కాలం 6 సంవత్సరాలు.
- ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి 1/3 వ వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు.
- కొత్తగా విధానపరిషత్ ఏర్పడినప్పుడు 2 సంవత్సరాలకు లాటరీ పద్ధతి ద్వారా 1/3వ వంతు సభ్యులను నిర్ణయిస్తారు.
- భారత ఎన్నికల సంఘం కార్యదర్శి సమక్షంలో లాటరీ పద్ధతిని నిర్వహిస్తారు.
- పదవి విరమణ చేసిన వారు తిరిగి ఎన్నికల్లో పోటీచేసి గెలవవచ్చు
- విధానపరిషత్ సభ్యులు తమ రాజీనామా లేఖను చైర్మన్ కు ఇవ్వాలి.
- ఏ కారణం చేతనైనా సభ్యుని పదవి ఖాళీ అయితే 6 నెలలలోపు భర్తీ చేయాలి.
- విధాన పరిషత్ ఎన్నికలో నైష్పత్రిక ప్రాతినిధ్య ఓటు బదిలీ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది
- విధాన పరిషత్ సభ్యుల యొక్క సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం చైర్మన్ కు ఉంటుంది.

### Chairman చైర్మన్ :

- విధాన పరిషత్ కు అధిపతి - చైర్మన్
- విధాన పరిషత్ చైర్మన్ కు రాష్ట్ర కేబినెట్ మంత్రి కంటే ఎక్కువ సదా, గౌరవం ఉంటుంది.
- సాధారణంగా చైర్మన్ అధికార పార్టీకి, డిప్యూటీ చైర్మన్ ప్రతిపక్ష పార్టీకి చెందివుంటారు.
- రాజ్యాంగ ప్రకారం విధానపరిషత్ సభ్యులు తమలో ఒకరిని చైర్మన్ గా, మరొకరిని డిప్యూటీ చైర్మన్ గా ఎన్నుకుంటారు
- పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చైర్మన్, డిప్యూటీ చైర్మన్లకు వర్తించకుండా ఉండటానికి పదవిని చేపట్టిన వెంటనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలి.
- విధాన పరిషత్ తొలి సమావేశానికి అధ్యక్షత వహించేది ప్రొటెం చైర్మన్ / తాత్కాలిక చైర్మన్.

- ముఖ్యమంత్రి సూచన మేరకు గవర్నర్ తాత్కాలిక చైర్మన్/ ప్రొటెం చైర్మన్ ను నియమిస్తారు.
- ప్రొటెం చైర్మన్ కు 2 అధికారాలు ఉంటాయి. 1. తొలి సమావేశానికి అధ్యక్షత వహించి హాజరైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం.2. చైర్మన్ ఎన్నికను నిర్వహించడం.

## (Election - Tenure) ఎన్నిక విధానం - పదవీ కాలం

- విధాన పరిషత్ చైర్మన్ ఎన్నికను నిర్వహించేది - ప్రొటెం చైర్మన్
- విధాన పరిషత్ సభ్యులు తమలో ఒకరిని చైర్మన్ గా, మరొకరిని డిప్యూటీ చైర్మన్ గా ఎన్నుకుంటారు.
- రాజ్యాంగ ప్రకారం చైర్మన్, డిప్యూటీ చైర్మన్లకు ప్రమాణ స్వీకారం ఉండదు.
- సాంప్రదాయకంగా విధాన పరిషత్ లో గల అధికార పక్ష నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు గౌరవంగా చైర్మన్, డిప్యూటీచైర్మన్లను పదవి వద్దకు తీసుకువస్తారు.
- చైర్మన్ పదవీ కాలం - 6 సంవత్సరాలు.
- చైర్మన్ తన రాజీనామా లేఖను డిప్యూటీ చైర్మన్ కు ఇవ్వాలి.
- ఏ కారణం చేతనైనా చైర్మన్ పదవి ఖాళీ అయితే 6 నెలల లోపు భర్తీ చేయాలి.
- చైర్మన్ పదవి ఖాళీ అయినప్పుడు డిప్యూటీ చైర్మన్ 6 నెలలకు మించకుండా తాత్కాలిక చైర్మన్ గా విధులను నిర్వహిస్తారు.
- అధికార దుర్వినియోగం అవినీతికి పాల్పడినప్పుడు చైర్మన్ కు వ్యతిరేఖంగా 14 రోజుల ముందస్తు నోటీసుతో అవిశ్వాస తీర్మాణాన్ని విధాన పరిషత్ లో ప్రవేశపెట్టవచ్చును.
- అవిశ్వాస తీర్మాణం పైన ఓటింగ్ జరిగే రోజు నాడు చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉండకూడదు.
- అవిశ్వాస తీర్మాణంపై జరిగే ఓటింగ్ లో చైర్మన్ పాల్గొనవచ్చును
- విధాన పరిషత్ అవిశ్వాస తీర్మాణాన్ని 2/3వ వంతు మెజార్టీతో ఆమోడించినట్లయితే చైర్మన్ పదవి నుండి తొలగించబడతారు.

## (Powers and Functions) అధికారాలు - విధులు

- విధాన పరిషత్ సమావేశాలకు అధ్యక్షత వహించి ప్రశాంతంగా నిర్వహించాలి.
- విధాన పరిషత్ లో సభ్యులకు సీట్లను కేటాయించడం, గ్రంథాలయ వసతిని కల్పిస్తారు.
- విధాన పరిషత్ నిర్ణయాలను అధికారికంగా ప్రకటిస్తారు.
- విధాన పరిషత్ నియమాలను ఉల్లంఘించిన సభ్యులను సస్పెండ్ చేస్తారు.
- పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన సభ్యుల యొక్క సభా సభ్యత్వాన్ని రద్దు చేస్తారు.

- ఏ సభ్యుడయినా చైర్మన్ అనుమతి లేకుండా వరుసగా 60 రోజులు సమావేశానికి హాజరుకానట్లయితే వారి సభ్యత్వాన్ని రద్దు చేస్తారు.
- విధాన పరిషత్ లో బిల్లుపై జరిగిన ఓటింగ్ లో అనుకూలంగా, వ్యతిరేంగా సమాన ఓట్లు వచ్చినప్పుడు చైర్మన్ ఓటింగ్ లో పాల్గొంటారు.
- చైర్మన్ ఓటును నిర్ణయకపు ఓటు అంటారు.
- విధాన పరిషత్ లో జరిగే చర్చలను రికార్డు చేసి భద్రపరుస్తారు.
- విధాన పరిషత్ లో పనిచేసే సిబ్బందిని నియంత్రణ చేస్తారు.
- విధాన పరిషత్ ఆమోదించిన తీర్మానం పైన చైర్మన్ సంతకం చేసి విధాన సభకు పంపుతారు.
- సభ్యులు ప్రవేశపెట్టే బిల్లును సాధారణ బిల్లు, ఆర్థిక బిల్లుగా నిర్ణయిస్తారు.
- సభ్యులు అడిగే ప్రశ్నలను నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలుగా, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలుగా నిర్ణయిస్తారు.

## State Legislative Assembly (శాసనసభ/ విధాన సభ)

- రాష్ట్ర శాసనశాఖలో దిగువ సభను విధానసభ/ శాసన సభగా పిలుస్తారు.
- విధానసభ గూర్చి వివరించే నిబంధన - 170.
- విధానసభ కనీస సభ్యుల సంఖ్య - 60
- విధానసభ గరిష్ఠ సభ్యుల సంఖ్య - 500.
- ప్రస్తుతం దేశంలో అత్యధిక శాసనసభా సభ్యులను కల్గివున్న రాష్ట్రం - ఉత్తరప్రదేశ్ (403)
- దేశంలో అతి తక్కువ శాసనసభా సభ్యులను కల్గివున్న రాష్ట్రం - సిక్కిం (32)
- పార్లమెంట్ చట్టం ప్రకారం తక్కువ జనాభా గల్గిన రాష్ట్రాలకు శాసనసభ కనీస సభ్యుల సంఖ్య విషయంలో మినహాయింపు ఉంది.
- 3 రాష్ట్రాలకు కనీస సభ్యుల సంఖ్య విషయంలో మినహాయింపు ఉంది- (1) సిక్కిం - 32 (2) గోవా - 40 (3) మిజోరాం - 40
- పార్లమెంట్ చట్టం ప్రకారం శాసనసభ నియోజక వర్గాల సంఖ్య 2026 వరకు పెరగవు.
- 332 నిబంధన ప్రకారం శాసన సభ నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్స్ ఉంటాయి.

## (Qualifications) అర్హతలు

- భారతీయ పౌరుడై వుండాలి.
- కనీస వయస్సు 25 సంవత్సరాలు నిండివుండాలి.
- ఎస్సీ, ఎస్టీలు 5,000, ఇతరులు 10,000 రూ.లను డిపాజిట్ చేయాలి.

- ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గరిష్ఠ వ్యయ పరిపతి 25 లక్షలు

## (Election - Tenure) ఎన్నిక విధానం - పదవీ కాలం

- శాసనసభ ఎన్నికలను నిర్వహించేది భారత ఎన్నికల సంఘం.
- శాసన సభా సభ్యులను ఎన్నుకునేది వయోజనులు.
- శాసన సభా ఎన్నికలను ప్రత్యేక్ష, ఎన్నికలు అంటారు.
- పార్టీ ప్రాతిపదిక మీద శాసన సభ ఎన్నికలు జరుగుతాయి.
- ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించేది - ప్రోటెం స్పీకర్ లేదా స్పీకర్.
- తొలి సమావేశానికి హాజరైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించేది - ప్రోటెం స్పీకర్.
- ఇతరులు చేత ప్రమాణ స్వీకారం చేయించేది - స్పీకర్.
- శాసనసభా సభ్యుల పదవి కాలం - 5 సంవత్సరాలు
- వాస్తవంగా శాసన సభ విశ్వాసం ఉన్నంత వరకే పదవిలో కొనసాగుతారు.
- 174వ నిబంధన ప్రకారం గవర్నర్ శాసనసభలో విశ్వాసం కల్గిన ముఖ్యమంత్రి సూచన మేరకు శాసనసభను రద్దు చేస్తారు.
- శాసన సభ పూర్తికాలం కొనసాగి రద్దు అయినట్లయితే 6 నెలలలోపు కొత్త శాసనసభను ఏర్పాటు చేయాలి.

## Speaker స్పీకర్

- శాసన సభకు అధిపతి (Head of Legislature) - స్పీకర్
- శాసన సభ సంరక్షకుడు - స్పీకర్
- సాధారణంగా స్పీకర్ అధికార పార్టీకి డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్ష పార్టీకి (Opposition Party) చెందివుంటారు.
- రాజ్యాంగ ప్రకారం శాసనసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్ గా మరొకరిని డిప్యూటీ స్పీకర్ గా ఎన్నుకుంటారు.
- పార్టీ ఫిరాయింపుల చట్టం స్పీకర్, డిప్యూటీ స్పీకర్లకు వర్తించకుండా ఉండడానికి పదవిని చేపట్టిన వెంటనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికై రాజీనామా చేయాలి.
- రాష్ట్ర కేబినెట్ మంత్రి కంటే ఎక్కువ హెూదా గౌరవం స్పీకర్ కు ఉంటుంది.
- శాసన సభ తొలిసమావేశానికి అధ్యక్షత వహించేది
- ప్రోటెం స్పీకర్ - ప్రోటెం స్పీకర్ ను తాత్కాలిక స్పీకర్ గా పిలుస్తారు
- ముఖ్యమంత్రి సూచన మేరకు గవర్నర్ ప్రోటెం స్పీకర్ ను నియమిస్తారు.
- ప్రోటెం స్పీకర్ చేత ప్రమాణ స్వీకారం చేయించేది - గవర్నర్ -
- ప్రోటెం స్పీకర్ కు 2 రకాలైన అధికారాలు ఉంటాయి. అవి: 1. తొలి సమావేశానికి అధ్యక్షత వహించి హాజరైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు. 2. శాసన సభ స్పీకర్ ఎన్నికను నిర్వహిస్తారు.

Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

## Speaker Election - Tenure ( స్పీకర్ ఎన్నిక విధానం - పదవికాలం )

- రాజ్యాంగం ప్రకారం స్పీకర్‌ను ఎన్నుకునేది శాసనసభా సభ్యులు
- సబా సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా మరొకరిని డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకుంటారు.
- రాజ్యాంగం ప్రకారం స్పీకర్, డిప్యూటీ స్పీకర్లకు ప్రమాణ స్వీకారం ఉండదు.
- సాంప్రదాయంగా శాసనసభలోగల అధికార పక్ష నాయకుడు & ప్రతిపక్ష నాయకుడు గౌరవంగా స్పీకర్, డిప్యూటీ స్పీకర్లను పదవి వద్దకు తీసుకువస్తారు.
- రాజ్యాంగం ప్రకారం స్పీకర్ పదవి కాలం - 5 సంవత్సరాలు
- స్పీకర్ రాజీనామా లేఖను డిప్యూటీ స్పీకర్ కు ఇవ్వాలి.
- ఏ కారణం చేతనైనా స్పీకర్ పదవి ఖాళీ అయితే 6 నెలల లోపు భర్తీ చేయాలి.
- డిప్యూటీ స్పీకర్ తాత్కాలిక స్పీకర్‌గా 6 నెలలకు మించకుండా పనిచేస్తారు.
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్ లేనప్పుడు సమావేశానికి అధ్యక్షత వహించేది ప్యానెల్ స్పీకర్
- ప్యానెల్ స్పీకర్స్ సంఖ్య - 6.
- స్పీకర్ అధికార దుర్వినియోగం, అవినీతికి పాల్పడినట్లయితే 14 రోజుల ముందస్తు నోటీతో అవిశ్వాస తీర్మాణాన్ని శాసనసభలో ప్రవేశపెడతారు.
- శాసనసభలో అవిశ్వాస తీర్మాణంపై ఓటింగ్ జరిగే రోజు స్పీకర్ సమావేశానికి అధ్యక్షత వహించకూడదు.
- స్పీకర్ సమావేశానికి హాజరై ఓటింగ్ లో పాల్గొనవచ్చు.
- శాసనసభ 2/3వ వంతు మెజార్టీతో అవిశ్వాస తీర్మాణాన్ని ఆమోదించినట్లయితే స్పీకర్ పదవి నుండి తొలగించబడతారు.

## (Powers of Legislature) శాసన శాఖ అధికారాలు

రాష్ట్ర శాసనశాఖ అధికారాలను క్రింది విధంగా పేర్కొనవచ్చును. అవి:

### 1. శాసన అధికారాలు (Legislative Powers)

- రాష్ట్ర శాసనశాఖ ప్రజల కోరిక మేరకు రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలో గల అంశాల పైన శాసనాలను తయారు చేస్తుంది.
- దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడు రాష్ట్ర జాబితాలో గల అంశాలపైన శాసనాలను చేసేది - పార్లమెంట్సా

- సాధారణ బిల్లును మొదటగా విధానపరిషత్ లేదా విధాన సభలో ప్రవేశపెట్టవచ్చును.
- శాసనసభ ఆమోదించిన సాధారణ బిల్లు పైన విధానపరిషత్ 3 నెలల లోపు అభిప్రాయాన్ని తెలపాలి.
- శాసనసభ 2వ సారి అదే బిల్లును ఆమోదించి విధానపరిషతకు పంపినట్లయితే 30 రోజుల లోపు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి.
- రాష్ట్రంలో ఉభయసభల మధ్య సాధారణ బిల్లు పైన అభిప్రాయ బేధాలు ఏర్పడినట్లు అయితే ఉభయ సభల సంయుక్త సమావేశం ఉండదు.
- ఉభయసభల మధ్య సాధారణ బిల్లు పైన అభిప్రాయ బేధాలు ఏర్పడినట్లయితే శాసన సభ నిర్ణయం అమలులోనికి వస్తుంది
- ఆర్థిక బిల్లును గవర్నర్ ముందస్తు అనుమతితో మొదటగా శాసనసభలో మాత్రమే ప్రవేశ పెట్టాలి.
- శాసనసభ ఆమోదించిన ఆర్థిక బిల్లును విధాన పరిషత్ 14 రోజుల లోపు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి.
- ఉభయసభలు బిల్లును ఆమోదించిన తర్వాత గవర్నర్ ఆమోదానికి పంపడం జరుగుతుంది.
- శాసన సభ పంపిన బిలును గవర్నర్ ఆమోదించవచ్చు లేదా పునపరిశీలనకు పంపవచ్చును.
- రెండవసారి శాసనసభ బిలును ఆమోదించి పంపినట్లయితే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాలి.
- 213 నిబంధన ప్రకారం గవర్నర్ శాసనసభా సమావేశంలో లేనపుడు ముఖ్యమంత్రి నాయకత్వాన గల కెబినేట్ మంత్రుల లిఖిత పూర్వక సిపారసు మేరకు ఆర్డినెన్లను జారీ చేస్తారు.
- ఆర్డినెన్స్ చట్టంగా మారడానికి శాసనసభ సమావేశం అయిన రోజు నుండి 6 వారాలలోపు ఆమోదించాలి.
- శాసనసభ ఆమోదించి పంపిన వివాదాస్పదమైన బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపి అధికారం గవర్నర్కు ఉంది.

## 2. కార్యనిర్వాక అధికారాలు (Executive Powers)

- రాష్ట్ర శాసనశాఖలో గల సభ్యులు ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు, అవిశ్వాస తీర్మాణం ద్వారా మంత్రి మండలిని నియంత్రణ చేస్తుంది.
- విధాన పరిషత్, విధాన సభ సభ్యులు ప్రజా సమస్యల పట్ల సభలో ప్రశ్నలను అడుగుతారు.
- శాసనసభా సభ్యులు అడిగే నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలకు సంబంధిత మంత్రి మౌకిక రూపంలో సమాధానం ఇస్తారు.
- నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలకు సంబంధిత మంత్రి లిఖిత రూపకంలో సమాధానమును ఇస్తారు.
- ప్రతిపక్షాలు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా అవిశ్వాస తీర్మాణాన్ని 1/10వ వంతు సభ్యుల మద్దతుతో శాసనసభలో ప్రవేశపెడతారు.
- శాసనసభ సాధారణ మెజార్టీతో అవిశ్వాస తీర్మాణాన్ని ఆమోదించినట్లు అయితే మంత్రిమండలి రద్దు అవుతుంది.
- ఒక అవిశ్వాస తీర్మాణానికి, మరొక అవిశ్వాస తీర్మాణానికి మధ్య కాలవ్యవధి 6 నెలలు ఉండాలి.
- రాష్ట్ర ప్రభుత్వాన్ని నియంత్రణ చేయడానికి విధాన పరిషత్ కంటే విధాన సభకు ఎక్కువ అధికారాలు ఉంటాయి.

## 3. ఆర్థిక అధికారాలు (Financial Powers)

- రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను ప్రారంభించేది గవర్నర్.
- రాష్ట్ర ఆర్థిక మంత్రి గవర్నర్ ముందస్తు అనుమతితో బడ్జెట్ ను మొదటగా శాసనసభలోనే ప్రవేశపెట్టాలి.
- శాసనసభ ఆమోదించిన బడ్జెట్ ను విధానపరిషత్ 14 రోజుల లోపు ఆమోదించాలి.
- రాష్ట్ర శాసనసభ ఆమోదంతోనే బడ్జెట్ అమలులోనికి వస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన కొత్త పన్నులను వేయడానికి, అమలులోవున్న పన్నులను పెంచడానికి శాసనసభ ఆమోదం తప్పనిసరిగా ఉండాలి.
- రాష్ట్ర సంఘటిత నిధి రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటుంది.
- రాష్ట్ర ప్రభుత్వం సంఘటిత నుండి డబ్బులను ఖర్చు పెట్టడానికి శాసనసభ ఆమోదం తప్పనిసరిగా ఉండాలి.
- రాష్ట్ర ఆర్థిక సంఘం వార్షిక నివేదికను గవర్నర్ కు సమర్పిస్తుంది.
- గవర్నర్ నివేదికను పరిశీలించిన తర్వాత శాసనసభకు పంపుతారు.
- రాష్ట్ర శాసనశాఖ వార్షిక నివేదిక పై చర్చిస్తుంది. - రాష్ట్ర బడ్జెట్ గూర్చి వివరించే నిబంధన - 202

## 4. న్యాయ అధికారాలు (Judicial Powers)

- సుప్రీంకోర్టు, హైకోర్టులు మినహా దిగువ న్యాయస్థానాలు రాష్ట్ర జాబితా పరిధిలో ఉంటాయి.
- దిగువ న్యాయస్థానాల యొక్క అధికారాలను శాసనశాఖ నిర్ణయిస్తుంది.
- న్యాయమూర్తుల జీతభత్యాలు, అధికార విధులను శాసనశాఖ నిర్ణయిస్తుంది.

## 5. ఎన్నిక అధికారాలు (Electoral Powers) :

- ఎన్నికైన శాసనసభా సభ్యులు రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొంటారు.
- శాసనసభా సభ్యులు తమలో ఒకరిని స్పీకర్ గా మరొకరిని డిప్యూటీ స్పీకర్ గా ఎన్నుకుంటారు.
- విధాన పరిషత్ సభ్యులు తమలో ఒకరిని ఛైర్మన్ గా, మరొకరిని డిప్యూటీ ఛైర్మన్ గా ఎన్నుకుంటారు.
- రాష్ట్ర శాసనశాఖలో గల సభ్యులు వివిధ రకాలైన శాసనసభా కమిటీల సభ్యులను ఎన్నుకుంటారు.
- ఉదా: ప్రభుత్వ ఖాతాల సంఘం, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల సంఘం మొ..

**మునుపటి అంశాలు**

స్టాటిక్ GK - రాజకీయ పార్టీలు

స్టాటిక్ GK- ఐక్యరాజ్యసమితి

# రాష్ట్ర శాసన శాఖ

## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

[స్టాటిక్ GK- జాతీయం , అంతర్జాతీయం]

[స్టాటిక్ GK- భారతదేశ ప్రధములు]




